హింసలేని సమాజాన్ని నిర్మిద్దాం

హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శాంత కుమారి

హిమాయత్ నగర్ , మార్చి4: సమాజంలోని యువతులు, మహిళలపై రోజు రోజుకు దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని హింస లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ది ప్రసూతి గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ హైదరాబాద్ (ఓజీఎస్‌హెచ్) అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. శాంతకుమారి, కార్యదర్శి డాక్టర్ మంజుల రావు, ధీర కో– ఆర్డినేటర్ డాక్టర్ జి. జమునాదేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భం గా ఈ నెల 8న నెక్లెస్ రోడ్డులోని హెచ్‌ఎండీఏ మైదానంలో మహిళలపై హింస చేయవద్దు అనే అంశంపై అవగాహన కల్పించి, వాక్‌థాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆ కార్యక్రమంకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హింస వల్ల యువతులు, మహిళలు మానసికంగా, శారీరకంగా,లైంగికంగా ఇబ్బందులకు గురికావడంతో వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందన్నారు. మద్యం, డ్రగ్స్, మత్తు పదార్థాల వల్ల మహిళలపై దాడులు అధికమవుతున్నాయని వీటి నివారణ కోసం కఠిన చట్టాలను రూపొందించి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి సీతక్క, పరిశ్రమలు,వాణిజ్యశాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఐఏఎస్, యశోద దవాఖాన మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సురేందర్ రావు హాజరుకానున్నట్లు తెలిపారు.

'పన్ను ఎగవేతదారులపై కఠిన చర్యలు'

బండ్లగూడ, మార్చి 4: పన్ను ఎగవేత దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్ పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతున్న తరుణంలో ఆయన బిల్ కలెక్టర్లతో రెవిన్యూ సేకరణ పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పన్ను ఎగవేత దారుల తోపాటు పన్ను చెల్లించని వారికి రెడ్ నోటీసులు జారీ చేయాలని సిబ్బందికి సూచించారు.అవసరమైతే ఆస్తులను కూడా జప్తు చేసేందుకు వెనకాడ వద్దని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

అడుగడుగునా సమస్యలే

- పుప్పాలగూడ పెంటయ్య కాలనీలో బీఆర్ఎస్ నాయకుల పర్యటన
- గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ

మణికొండ మున్సిపాలిటీ పరిధిలో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

మణికొండ, మార్చి 4 : మణికొండ మున్సిపాలిటీలో అడుగున సమస్యలు దర్శనమిస్తున్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. గుడ్ మార్నింగ్ మణికొండ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ పెంటయ్యనగర్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు, పార్టీ అధ్యక్షుడు ధూళిపాళ్ల సీతారాం ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

- కొన్ని రోజులుగా కాలనీలో తాగునీరు సరఫరా లేక, రహదారులు సరిగ్గా లేక, డ్రైనేజీ వ్యవస్థ పూర్తి స్థాయిలో అస్తవ్యస్తంగా ఉందని, ఇరుకు రోడ్లతో నిత్యం సమస్యలను ఎదుర్కొంటున్నామని ప్రజలు నాయకుల ముందు వాపోయారు.
- తాము ఎదుర్కొంటున్న సమస్యలపై పలుమార్లు మణికొండ మున్సిపాలిటీ అధికారులకు లిఖితపూర్వకంగా, నేరుగా కలిసి కూడా విన్నవించినప్పటికీ ఎవరు స్పందించడం లేదని మండిపడ్డారు. ఫలితంగా తాము అనేక సమస్యలతో సతమతమవుతున్నామని తెలిపారు.
- ఇరుకుగా ఉన్న వీధి వీధికి తిరుగుతూ ప్రజాభిప్రాయ సేకరణలో అసంపూర్తిగా ఉన్న చిన్నపాటి రహదారులతో పాటు డ్రైనేజీ వ్యవస్థ కూడా సరిగా లేని, కుప్పితొట్టిగా కుప్పలు కుప్పలుగా చెత్తాచెదరం పడి ఉండటం దర్శనమిచ్చాయని నాయకులు తెలిపారు.
- ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా స్థానికంగా ఉన్న హోటల్‌కు సంబంధించిన చిమ్నీల ద్వారా వచ్చే వేడి ఆవిరి వల్ల ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురి అవుతున్నారని, అనుమతి లేకుండా వంట గ్యాస్ సిలిండర్ల మార్పిడి పెద్ద ఎత్తున చురుకుగా సాగుతున్నదని స్థానిక ప్రజలు తెలిపారు.
- కొన్ని రోజులుగా మణికొండ మున్సిపాలిటీలో గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ప్రజల ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గుర్తించామని పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ్ల తెలిపారు.
- గుర్తించిన ప్రతి సమస్యను అధికారులకు బీఆర్ఎస్ పార్టీ తరపున విన్నవించి సమస్యలను పరిష్కరించేంతవరకు నిత్యం కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి కీర్తి లతా గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుట్ట మీది నరేందర్, గోరుకంటి విఠల్, ఉపేందర్‌రెడ్డి , సంఘం శ్రీకాంత్, అందే లక్ష్మణరావు, మాల్యాద్రి నాయుడు, బండ మీది మల్లేష్ కిర ణ్ యాలాల, కృష్ణ సుమనళిని, భాను చందర్, కందాట ప్రవీణ్, రమణమూర్తి పాల్గొన్నారు.

యువత క్రీడల్లో సైతం రాణించాలి

రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి

క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన టీమ్‌కు ట్రోఫీ అందజేస్తున్న రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 4: యువత అన్ని ఆటల్లో పాల్గొని తమ సత్తా చాటాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి క్రికెట్‌లీగ్‌లో భాగంగా మంగళవారం గెలుపొందిన టీమ్‌లకు ట్రోఫీలను అందజేశారు. ఈ పోటీల్లో జై హనుమాన్ టీమ్ విన్నర్‌గా నిలవగా కాటేదాన్ టీమ్ రన్నర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ట్రోఫీలను అందజేసి క్రీడాకారులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆడడం వలన స్ఫూర్తి పెరుగుతుందన్నారు. స్నేహ సంబంధాలు పెంపొందించుకునేందుకు ఎంతగానో ఉపయోగపడతాయన్నా రు. గెలుపు ఓటములను సహజంగా తీసుకుంటూ ముందుకు సాగాలన్నారు. రాజేంద్రనగర్ నియోజవర్గ ప్రజలకు, యువతకు తాను అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మ్యూ న్ నిర్వాహకులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎస్.వెంకటేష్, నోముల రాముయాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా, అశోక్‌కుమార్, సోమ సందీప్‌గుప్తా, శివ, పవన్, రాఘవేంద్రయాదవ్, మైసిరెడ్డి, గుమ్మడి కుమార్, రాజు, అరుణ్‌ముదిరాజ్, సురేష్, వెంకటరమణ, భాస్కర్, మల్లేష్‌యాదవ్, రామకృష్ణ, అనిల్, సునీల్, సింహాద్రి పాల్గొన్నారు.

వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ దూరవిద్య కేంద్రమైన ప్రొఫెసర్ జి.రామ్‌రెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా అందించే వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ రెగ్యులర్ పరీక్ష ఫలితాలతో పాటు డిగ్రీ కోర్సుల సప్లమెంటరీ రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www.osmania.ac.in లో చూసుకోవాలని సూచించారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

శంషాబాద్ రూరల్, మార్చి 4 : ప్రభుత్వం పేదలకు అసైన్డ్ చేసిన భూముల్లో అక్రమార్కులు పేదల నుంచి కొనుగోలు చేసినట్లు నకిలీ పత్రాలు సృష్టించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వాటిపై మంగళవారం శంషాబాద్ రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. తహసీల్దార్ రవీందర్ దత్ ఆదేశాలతో ఆర్ఐ కృష్ణ, సిబ్బందితో కలిసి శంషాబాద్ మున్సిపాలిటీలోని గొల్లపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 219,220 లోని అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ గొల్లపల్లి రెవెన్యూ పరిధిలో పైన పేర్కొన్న సర్వే నంబర్‌లో అసైండ్ భూమిని కార్మికులకు గత ప్రభుత్వం పంపిణీ చేసింది. దీంతో ఆ భూములను ఆక్రమించుకోవడం కోసం కొందరు వ్యక్తులు భూములను ప్రభుత్వం తీసుకుంటుందని కార్మికులను భయపెట్టి వారి నుంచి కొనుగోలు చేసినట్లు

గొల్లపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న రెవెన్యూ అధికారులు

పేర్కొంటూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో పాటు నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవద్దు అంటూ కోర్టు ఆర్డర్ తీసుకొచ్చి బోర్డులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వాటిపై అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

భగత్‌సింగ్ జయంతి, వర్ధంతిని

అధికారికంగా నిర్వహించాలి

హిమాయత్‌నగర్ : దేశం కోసం కోసం ప్రాణాలను త్యాగం చేసిన విప్లవ పోరాట యోధులు భగత్ సింగ్ , రాజ్ గురు , సుఖ్‌దేవ్ జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్య ద్ వలీ ఉల్లా ఖాద్రి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్రలు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని, అలాంటి మహానీయుడి త్యాగాలను సమాజానికి తెలియజెప్పాలన్నారు. మంగళవారం వారి వర్ధంతిలను పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా క్రీడోత్సవాలు, డ్రగ్స్, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన, యువ కవి, గాయకుల సమ్మేళనలు,రక్తదాన శిబిరాలు, ర్యాలీలు, కాగడాల ప్రదర్శన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సూర్యప్రభ వాహనంపై శ్రీవారు

జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీనివాసుడిని సూర్యప్రభ వాహనంపై మాఢవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు భజనలు, కోలాటాలతో సందడి చేశారు. సాయంత్రం స్వామివారు చంద్రప్రభ వాహనంపై ఊరేగారు. – బంజారాహిల్స్,మార్చి 4:

సర్కారు స్థలంపై కబ్జాదారుల కన్ను

ఖరీదైన సర్కారు స్థలంపై కబ్జాదారుల కన్నుపడింది. షేక్‌పేట్ డివిజన్‌లోని షేక్ పేట్ నాలా సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నగర్‌లోని విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు కొందరు కబ్జాదారుల ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గతంలో కూడా అంబేద్కర్ నగర్ శ్మశానవాటిక పక్కన ఉన్న ఈ స్థలాన్ని కబ్జా చేసేందుకు ఆక్రమణదారులు యత్నించగా..అప్పట్లో షేక్ పేట్ రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. అయినప్పటికీ కబ్జాదారులు ఈ స్థలాన్ని ఆక్రమించేందుకు ఇక్కడ రేకులతో షెడ్లను ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – వెంగళరావునగర్, మార్చి 4

శ్రీ గురూజీ దృష్టి దార్శనికత పుస్తకావిష్కరణ

నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్‌లో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సునీల్ అంబేకర్

హిమాయత్ నగర్, మార్చి 4: దేశం,సమాజం అత్యున్నత మనే భావనను ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ అఖిల భారత ప్రచార ప్రముఖ్ సునీల్ అంబేకర్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానంద రావు అన్నారు. మంగళవారం సాయంత్రం నారాయణగూడలోని కేశవ్ మెమోరియలోని ఆడిటోరియంలో నయ యుగ భారతి ముద్రించిన శ్రీ గురూజీ దృష్టి –దార్శనికత అనే పుస్తకం ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఆదర్శవంతమైన మహనీయుల జీవిత చరిత్రలను పరిచయం చేస్తూ భవిష్యత్ తరాల వారికి ప్రేరణ ఇచ్చే పుస్తకాలను తీసుకురావడం జరుగుతుందన్నారు. శ్రీ గురూజీ కార్యదీక్షకు, నిబద్ధతకు ఈ పుస్తకం సమాహారమన్నారు. ఈ కార్యక్రమంలో నవయుగ భారతి అధ్యక్షుడు పొట్టూరి బాలేంద్ర,కార్యదర్శి నేతి క్షీర సాగర్, పుస్తక రచయిత వేదుల నరసింహా పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో

రైస్‌కు డిమాండ్

వ్యవసాయ యూనివర్సిటీ,మార్చి 4: భారత్ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పరిశోధనలు మరిన్ని జరగాలని, ఫిలిపిన్స్ ఐఆర్ఆర్ఐ డీడీజీ డా.అజయ్‌కోహ్లీ అన్నారు.మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం కళాశాల ఆడిలోరియంలో రైస్ రీసెర్చ్ ఫర్ బెటర్ ఫ్యూచర్ అనే అంశంపై ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఐఆర్ఆర్ఐ) ఏర్పాటు చేసిన సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగాఆయాదేశాలలో వరి సాగు, దిగుబడి ,రసాయన ఎరువుల వాడకం వా తావరణ పరిస్థితుల దిగుబడి, వరిలో గల రకాలు, అమెరికా,ఇండోనేషియా, మలేషియా మెక్సికో,కెనడా ఆయాదేశాలో ప్రభా వం తదితర అంశాలపై సుధీర్ఘ చర్చ జరిగింది. 60 ఏళ్ల నుంచి ఇతర దేశాలలో భారత్ ఎగుమతి,దిగుమతులు పెరిగాయని సూచించారు. 2012లో 105 మిలియన్ మెట్రిక్ టన్నులుండగా 2025లో 139 మిలియన్ మెట్రిక్ టన్నులకు మన ఎగుమతులు చేరుకున్నాయన్నారు.మన దేశంలో చాలా రకాల వరి వెరైటీలున్నా భాస్మతి,తదితర కొన్ని రకాలనే ఎగుమతి చేస్తున్నామన్నారు.దేశంలో పీడీఎస్‌కు 90 మిలియన్ మెట్రిక్ టన్నులను వాడాల్సి వస్తుందని,ప్రధానంగా ఇటీవల తెలంగాణ సోన మార్కెట్‌లో ఉంటుందన్నారు.పీజేటీఏయూ వీసీ అల్దాస్ జానయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఆర్ఆర్ఐ డైరెక్టర్ ఎం.సుందరం, ఆయా సంస్థల శాస్త్రవేత్తలు, అధికారులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎంబీఏ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (ఈవినింగ్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్మెంట్– ఈవినింగ్) కోర్సుల మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు.

చిరుధాన్యాలు దేశానికి ఎంతో అవసరం

వ్యవసాయ వర్సిటీలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల మేళా

-ముగిసిన చిరుధాన్యాల మేళా

- సబ్సిడీ, సహకారం ఉంటే తెలంగాణలో అధిక సాగు

-పీజేటీఎస్ వీసీ అల్దాస్ జానయ్య

వ్యవసాయ యూనివర్సిటీ, మార్చి 4: చిరుధాన్యాల ఉత్పత్తులకు దేశ వ్యాప్తంగా ఎంతో డిమాండ్ ఉందని, కేంద్ర వ్యవసాయ సహాయ శాఖమంత్రి భగీరథ చౌదరి అన్నారు. మంగళవారం జాతీయ చిరుధాన్యాల కిసాన్ మేళాను హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. భారతీయ చిరుధాన్యాల సంస్థ (ఐసీఏఆర్– ఐఐఎంఆర్)సంచాలకురాలు తారా సత్యవతి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. భారత్‌లో చిరుధాన్యాల సాగుకు వాతావరణ పరిస్థితులు, నేలలు అనుకూలమని పలువురు పీసీలు, డైరెక్టర్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో వర్షాధారంపై చిరుధాన్యాలే ఎక్కువగా పండించేవారని, కరోనా అనంతరం చిరుధాన్యాల ఉత్పత్తులకు అధిక డిమాండ్ పెరిగిందన్నారు. చిరుధాన్యాల సాగును ప్రోత్సహించడంవల్ల పర్యావరణ పరిరక్షణ, వేసవిలో సైతం వాతావరణంలో వచ్చే మార్పులను తట్టుకుని అధిక దిగుబడులు పొంద వచ్చన్నారు. చిన్న ,సన్నకారు రైతులకు చిరుధాన్యాల సాగు వరమని ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్రవ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.అల్దాస్ జానయ్య సూచించారు. చిరుధాన్యాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం, అధిక ధరలు దేశ వ్యాప్తంగా ప్రాధాన్యత సంచరించుకుంటుందన్నారు.

ప్రత్యేక హాల్‌లో బి2బి స్టాల్స్ ఏర్పాటు చేయడంతో దాదాపు 1500 క్వింటాళ్ల వరకు సామలు, కొర్రలు , సోయాచిక్కుడు ,జొన్న, రాగి, సజ్జ, కంది ధాన్యాన్ని ఎక్స్‌పోర్టు దారులు బుక్ చేసుకున్నారు. కార్యక్రమంలో ఎన్ఐఆర్డీ పీఆర్ జేడీ నరేంద్రనాద్, కొండాలక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.రాజిరెడ్డి ,మిల్లెట్స్ సీఈఓ దయాకర్,ఎన్ఐపీహెచ్ఎం,ఎన్ఐఎమ్ఎస్ఎమ్ఈ సంస్థ డైరెక్టర్లు , రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు, తమిళనాడు, ఒడిస్సా, కర్ణాటక రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మెరుగైన భవిష్యత్‌కు

ఇంజినీర్లు కీలకపాత్ర

సిటీబ్యూరో, మార్చి 4(నమస్తే తెలంగాణ) : మెరుగైన భవిష్యత్ నిర్మాణంలో, సుస్థిర అభివృద్ధికి ఇంజినీర్లు కీలకపాత్ర పోషిస్తారని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రామేశ్వర్ రావు అన్నారు. యునెస్కో, ప్రపంచ ఇంజినీరింగ్ సంస్థల సమాఖ్య, ఆధ్వర్యంలో మార్చి 4న ప్రతియేటా ప్రపంచ ఇంజినీరింగ్ డే సందర్భంగా జరుపుకోవాలన్నారు. ఎన్నో విభాగాలున్నా ఇంజినీరింగ్ విద్య ద్వారా దేశ ప్రజల మెరుగైన భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాలో వివిధ డివిజన్లకు చెందిన ఇంజినీర్లతో కలిసి వేడుకలను నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో అద్భుతాలకు ఇంజినీర్లే మూలమని, ఈజిప్టు పిరమిడ్స్ కూడా ఇంజినీరింగ్ మార్వెల్ అన్నారు. ఎన్నో ఆవిష్కరణలకు జీవం పోసింది ఇంజినీర్లేనని, మనిషి మనుగడకు స్వచ్ఛమైన మంచినీరు, సమర్థవంతమైన రవాణా, బలమైన మౌలిక వసతుల పరిష్కారాల అభివృద్ధికి యువ ఇంజినీర్లు కృషి చేయాలన్నారు. స్మార్ట్ ఇన్‌ఫ్రా, పర్యావరణ మార్పులు, అడ్వాన్స్ టెక్నాలజీ, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్, స్మార్ట్ బిల్డింగ్స్ అండ్ రోడ్స్, ఏఐ, మెషీన్ లెర్నింగ్, వాటర్ రిసోర్స్ వంటి అంశాలపై పలువురు ఇంజినీరింగ్ నిపుణులు ప్రసంగించారు. కార్యక్రమంలో కేజే అమర్‌నాథ్, డి. శ్రీధర్ బాబు, డాక్టర్ కృష్ణ మోహన్‌రావు, రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ చంద్రకళ, డాక్టర్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్‌గౌడ్



శంషాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, తదితరులు

శంషాబాద్ రూరల్, మార్చి 4 : మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ తెలిపారు. మంగళవారం రాత్రి మాజీ ఉప సర్పంచ్ శంషుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్,సంజయ్ యాదవ్, మహేందర్‌రెడ్డి, జాంగీర్‌ఖాన్, సురేష్‌గౌడ్,ఆయిల్‌కుమార్, అస్లాం,అజయ్,ప్రభాకర్, రఫీక్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

అపార్ ఐడీ నమోదుతో..

అంబేద్కర్ వర్సిటీ ముందంజ

-ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేష్

మాట్లాడుతున్న ఉన్నత విద్యా మండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేష్

బంజారాహిల్స్,మార్చి 4: 75శాతం మంది వి ద్యార్థులకు అపార్ ఐడీని తయారు చేసి ఇవ్వడం ద్వారా డా.బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడంతో పాటు తెలంగాణలోని యూనివర్సిటీలకు మార్గదర్శిగా నిలిచిందని ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేష్ అన్నారు. డా.బీఆర్.అంబేద్కర్ వర్సిటీ సెంటర్ ఫర్ స్టాఫ్ ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్(సీఎస్‌టీడీ) , తెలంగాణ ఉన్నత విద్యామండలి సంయుక్త ఆధ్వర్యంలో 'అంబేద్కర్ వర్సిటీలో అపార్ అమలు' అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం మంగళవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీరాం వెంకటేష్ మాట్లాడు తూ.. ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ(అపార్)లో నమోదు చేసుకోవడం ద్వారా ప్రతి విద్యార్థికి సంబంధించిన సమగ్రమైన సమాచారం అందుబాటులోకి వస్తుందన్నారు. సర్టిఫికెట్ల పరిశీలన సులభం గా పూర్తవుతుందన్నారు. రానున్న రోజుల్లో అన్ని యూనివర్సిటీల్లో అపార్ ఐడీలను రూపొందించేందుకు ఉన్నత విద్యామండలి ఆండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొ.ఘంటా చక్రపాణి. సీఎస్‌టీడీ డైరెక్టర్ డా. పరాంకుశం వెంకటరమణ, డిజిటల్ ఇండియా కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నార్మ్ విద్యార్థికి గోల్డ్‌మెడల్

హైదరాబాద్ రాజేంద్రనగర్ నేషనల్ అకాడమీమి ఆఫ్ అగ్రికల్చరల్ రిసెర్చ్ మేనేజ్ మెంట్ (నార్మ్)లో పీజీడీఎమ్, ఏబీఎమ్ గ్రాడ్యుయేట్ రెండవ ఏడాది చదువుతున్న మోనిష్ గౌడకు బంగారు పతకం లభించింది. రూరల్ మార్కెటింగ్ అసోసియేట్ ఆఫ్ ఇండియా(ఆర్ఎమ్ఏ) అందజేసింది. డీసీఎం శ్రీరామ్ లిమిటెడ్ లోనిర్వహించిన డ్రిప్ ఇరిగేషన్ మార్కెటింగ్‌లో స్పెషాలిటీ ప్లాంట్ న్యూట్రీషియన్ (ఎస్‌పీఎన్) ఉత్పత్తులపై మార్కెటింగ్ సర్వే అనే ప్రాజెక్టుకుగాను ఈ అవార్డు లభించింది. అవార్డుతో పాటు రూ. 50 వేల నగదు అంద జేశారు. కార్యక్రమంలో గ్లోబల్ వ్యవస్థాపకులు డా.ప్రథ్వీ కశ్యప్, ఐటీసీ డా.శివకుమార్, వెంకట్రామ్,బ్రగర్స్ ,జెకే లక్ష్మీ సిమెంట్, శ్రేష్టత తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.–వ్యవసాయ యూనివర్సిటీ

విద్యార్థులు చెడు అలవ